రెండు విడతలుగా చీరల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు చీరలపంపిణీని సీఎం ప్రారంభించారు. ఆడపడుచులకు సోదరులు సారె పెడతారని, అదే విధంగా ప్రజా ప్రభుత్వం ఆడ బిడ్డలకు అందిస్తున్న సారె ఈ చీర అని సీఎం అభివర్ణించారు. తొలి దశలో బుధవారం నుంచి డిసెంబర్ 9 వరకు 65 లక్షల చీరలు గ్రామీణ ప్రాంతాల మహిళలకు, రెండో విడత 35 లక్షల చీరలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మార్చి 1 నుంచి మార్చి 8 వరకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. దేశ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టి దేశ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలను సాకారం చేసేందుకు చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. రాజకీయంగా నష్టపోయినప్పటికీ, సోనియా గాంధీ సాహసంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని సీఎం గుర్తు చేశారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకున్నామని, ఆ దిశలో సున్నావడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నామని, ఇప్పటి వరకు రూ.27 వేలకోట్ల రుణాలు ఇప్పించామని పేర్కొన్నారు.

పదేళ్ల పాటు మహిళలను మోసం చేసిన బీఆర్ఎస్..

దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఆకాశమే హద్దుగా 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇచ్చారని, ఆ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ మహిళలను మోసం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని వారి ఆశలను అడియాశలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. అందుకు గానూ రూ. 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. మహిళలను అభివృద్ధిలో భాగస్వాములు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సీఎం ప్రకటించారు.

యూనిఫాం చీరలతో ఎస్‌హెచ్‌జీ ఆర్మీ: సీతక్క

స్వయం సహాయక సంఘాలు గ్రూప్ మహిళల్లో ఐక్యత, ఆత్మగౌరవం పెంపొందించేందుకు యూనిఫామ్‌లో చీరలను పంపిణీ చేస్తున్నామని మంత్రి సీతక్క చెప్పారు. ఈ చీరలతో ఎస్ఎస్‌జీ మహిళా సైన్యం గ్రామాల్లోని సామాజిక సమస్యలపై సమరశంఖం పూరించేందుకు సిద్ధమవుతున్నాయన్నారు. ఇందిరా గాంధీని దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన ధీరగా సీతక్క అభివర్ణించారు.

సీతక్క, సురేఖ, ఐఏఎస్, ఐపీఎస్‌లు ఇందిరమ్మ చీరలు ధరించాలి

మంత్రులు సీతక్క, కొండా సురేఖతో పాటు మహిళా ఐఏఎస్, ఐపీఎస్‌లు ఇందిరమ్మ చీరలను ధరించాలని సీఎం పిలుపునిచ్చారు. మంత్రుల సతీమణులు సైతం ఈ చీరలను కట్టుకోవడం వల్ల మహిళా సంఘాల సభ్యులకు ఆత్మగౌరవం పెరుగుతుందని గుర్తు చేశారు. మంత్రుల సతీమణులు కూడా చీరలు కట్టుకోవాలని పక్కనున్న వారు సూచించగా, అవును ..మంత్రుల సతీమణులు కూడా ఈ చీరలను ధరించాలని సూచించారు. కానీ, మంత్రుల సతీమణులకు చీరలను విక్రయించాలని సూచించారు. శిల్పారామం వద్ద ఉన్న మహిళా సంఘాల చీరల దుకాణం నుంచి చీరలతో పాటు బిల్లులు కూడా మంత్రులకు పంపాలని, వారి జీతంలో కోత విధించవద్దని హర్షధ్వానాల మధ్య సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

మహిళా సంఘాలకు ఇక నుంచి డ్రెస్ కోడ్

- చీరల పంపిణీపై కలెక్టర్లతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,ఆంధ్రప్రభముఖ్యప్రతినిధి: కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిరమ్మ చీరల పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా బుధవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రివర్గ సహచరులతో కలిసి కలెక్టర్లు, మహిళాసమాఖ్యల ప్రతినిధులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. స్థానికశాసనసభ్యులు,ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ నిర్దేశించిన గడువులోగా చీరల పంపిణీని పూర్తి చేయాలని కోరారు. చీరల పంపిణి కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులకు ప్రత్యేకంగా సమాచారం ఇవ్వాలనిసూచించారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమించి ఈ కార్యక్రమ బాధ్యతలను అప్పగించాలని ఆదేశించారు. మహిళాసంఘాల ఉత్పత్తులకు గుర్తింపు తీసుకు వచ్చేందుకు అమెజాన్ ద్వారా ఆన్‌లైన్‌లో విక్రయించుకునే అంశంపై ఆ సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా వాటికి యజమానులను చేయడం, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణను అప్పగించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు అప్పగించడం వంటి అనేక కార్యక్రమాల ద్వారా వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు.వడ్డీలేని రుణాలు అందించడంలో గతంలో నిర్లక్ష్యం జరిగిందని, వాటిని సరిదిద్దుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు. చీరల పంపిణీని ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నది ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఆడబిడ్డ ఆర్థికంగా బలపడితేకుటుంబాల్లో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. చీరల పంపిణీ విషయంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలన్నా ఈ కార్యక్రమాన్ని ప్రామాణికంగా తీసుకునేలా, అందరూ సమన్వయంతో పనిచేయాల ఆయన కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వివిధ జిల్లాల నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మహిళా సమాఖ్య ప్రతినిధులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. చీరల తయారీ సందర్భంగా సమాఖ్య ప్రతి నిధులు సిరిసిల్లకు వెళ్లి పరిశీలించి బాగున్నాయని చెప్పారని స్థానిక సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తెలిపారు.చీరల రంగు, డిజైన్లు బాగున్నాయని ఆసిఫాబాద్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి చెప్పారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు ఎలా నడుస్తున్నాయని ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతిని ముఖ్యమంత్రి రేవంత్ వాకబు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో పాటు ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

కారులో ఘనులేరీ?

(మొదటిపేజీ తరువాయి)

వారు పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ ముఖ్యనేతలంతా గులాబీ జెండాను వదలి, హస్తం గూటికి చేరుతున్న నేపథ్యంలో అప్పటి వరకు ప్రత్యామ్నాయ పార్టీగా కనిపించిన బీజేపీ ప్రభావం తగ్గుముఖం పట్టి, కాంగ్రెస్ అనూహ్యంగా తెరపైకి వచ్చి, అధికారం చేపట్టిందని వారు గుర్తు చేస్తున్నారు. దూరమైన గులాబీ నేతలంతా బీఆర్ఎస్ ఓటమే ధ్యేయంగా ఒక్కటిగా పనిచేయడంతో హస్తం పార్టీ, జిల్లాలకు జిల్లాల్లో ఆధిపత్యం చెలాయించిందని వారు పేర్కొంటున్నారు.

బీఆర్ఎస్‌లో కవిత వ్యాఖ్యల దుమారం

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరపరాభవం మూటగట్టుకోవడానికి బీఆర్ఎస్ అధిష్టానమే కారణమని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు గుప్పించడంతో రాజకీయ దుమారం రేగుతోంది. భజన బృందాల మాయలో పడి, బీఆర్ఎస్ పార్టీ తుమ్మల నాగేశ్వరరావు వంటి ఎఫెక్టివ్ లీడర్లను దూరం చేసుకున్నదని కవిత చేసిన ఆరోపణలు హాట్ టాపిక్‌గా మారాయి. సంచలనం కోసమే ఆమె వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తున్నప్పటికీ, పలువురు బడుగు, బలహీన వర్గాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు పరాజయం పాలుకావడానికి, గులాబీ పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలే కారణమన్న చర్చ జరుగుతోంది. అందుకు ఉదాహరణగా ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఒక జనరల్ స్థానంలో మాజీ మంత్రి, బీసీ నేతకు వ్యతిరేకంగా హుటాహుటిన ఓ ఇండిపెండెంట్‌ను రంగంలోకి దించి, పెద్ద మొత్తంలో ఫండింగ్ చేసినట్లు గతంలోనే ఆరోపణలు వినిపించాయి. అయితే సదరు నేత పార్టీ బాగోగులను ఏనాడూ పట్టించుకోలేదని, ఎన్నికల కౌంటింగ్ ముగియగానే విదేశాలకు మరోసారి వెళ్లిపోయినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. అంతేకాకుండా వరంగల్ జిల్లాలోని మరో బీసీ నేతను ఓడించేందుకు బీజేపీ అభ్యర్థికి పెద్ద మొత్తంలో దొడ్డిదారిన ఫండింగ్ చేయడంతో, సదరు కాషాయ పార్టీ అభ్యర్థి భారీగా ఓట్లు చీల్చడంతో బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమిపాలు కావాల్సి వచ్చిందని అక్కడి నేతలు వాపోతున్నారు. ఇలా పార్టీలో జరుగుతున్న అనేక పరిణామాలపై పెద్దాయన ఫోకస్ పెట్టకపోవడం వల్లే తమ పార్టీ ఓటమిపాలైందని ద్వితీయశ్రేణి బీఆర్ఎస్ నేతలు తలలు పట్టుకుంటున్నారు. కొన్నిచోట్ల నాయకులను కోల్పోవడం, మరికొన్ని చోట్ల వెన్నుపోట్ల కారణంగా గులాబీ పరాజయం పొందిందని గొల్లుమంటున్నాయి.

విధేయతకు వీడ్కోలు.. అవకాశవాదులకు జేజేలు

గులాబీ అధిష్టాన పెద్దల చుట్టూ కోటరీగా మారిన భజనబృందాలతోనే ఆ పార్టీకి నష్టం జరుగుతోందన్న వాదన బలంగా వినిపిస్తోంది. పార్టీకి నష్టం చేస్తున్న వారిపైన ఉంచినంత నమ్మకం, పార్టీని నమ్మిన వారిపై ఉంచడం లేదన్న చర్చ జరుగుతోంది. కనీసం కలిసేందుకు కూడా అవకాశం కల్పించకుండా పార్టీ పెద్దలు వ్యవహరిస్తున్న తీరుతో ఏమీ చెప్పుకోలేక మరికొందరు దూరమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికీ కూడా పార్టీని వెన్నుపోటు పొడిచే కట్టప్ప వంటి నేతలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గెలవలేని, గెలిపించలేని వారికోసం పార్టీని ఒంటిచేత్తో గెలిపించగల సత్తా ఉన్న వారిని ఎందుకు వదులుకున్నారనే విషయమై ఆలోచన చేయాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గొంగలి పురుగునైనా ముద్దాడుతానంటూ కేసీఆర్ ఉద్యమ కాలంలో చేసిన శపథాన్ని నిరూపించుకోవాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు తరువాత అవలు జరగలేదని, ఎందరినో అక్కున చేర్చుకొని బంగారు తెలంగాణ సాధన దిశగా ఆయన అడుగులు వేశారని, అయితే బంగారు తెలంగాణ లక్ష్యసాధనలో ఎందరినో కలుపుకొని ముందుకు సాగిన కేసీఆర్, ఉద్యమం కోసం నిజాయితీగా పని చేసిన వారిని ఎందుకు వదులుకున్నారన్న ప్రశ్న బీఆర్ఎస్‌ను విభేదించిన వారి నుంచి వినిపిస్తోంది. నాటి ప్రగతి భవన్ ద్వారాలు కొందరికే తెరుచుకున్నాయని, పార్టీలో జరుగుతున్న తప్పులు, నాయకుల ఆధిపత్యపోరుతో తమను కనీసం గేట్ దాటనివ్వలేదన్న ఆరోపణలు పార్టీని వీడిన వారి నుంచి వినిపిస్తున్నాయి. బంగారు తెలంగాణ ఆలోచన మంచిదే అయినప్పటికీ, అందుకు కారణమైన ఉద్యమకారులకు ఎందుకు దూరమయ్యారన్న విషయమై కనీసం ఆత్మవిమర్శ చేసుకోవాలని వారు కోరుతున్నారు.

ఇప్పటికైనా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఏర్పాటైన బీఆర్ఎస్‌లో అందరి అభిప్రాయాలకు గౌరవమిచ్చి, ధర్మబద్ధంగా సాగితేనే కారు పార్టీకి బంగారు భవిష్యత్ ఉంటుందని వారు సూచిస్తున్నారు. ప్రజల నాడి తెలుసుకొని, ఉద్యమకారులను, అసలైన పార్టీ విధేయులను కాపాడుకుంటూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా అన్ని నియోజకవర్గాల వారిగా పార్టీ పట్ల విశ్వాసం, విధేయత కలిగిన వారిని కలుపుకొని, సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు, తిరిగి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

కీలక నేతల దూరమే శాపంగా మారిందా.?

అసెంబ్లీ ఎన్నికలకు ముందు, కీలక నేతలను దూరంచేసుకోవడం బీఆర్ఎస్ పార్టీకి శాపంగా పరిణమించిందన్న చర్చ జరుగుతోంది. సీనియర్ లీడర్లుగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావులాంటి నేతలను దూరం చేసుకోవడంతో కొన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ప్రాతినిధ్యం కోల్పోయిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి నల్గొండ జిల్లా, ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి వరంగల్ లాంటి జిల్లాల్లో సాధించిన భారీ విజయాలతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని వారు గుర్తు చేస్తున్నారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లో భారీస్థాయిలో హస్తం హవా కొనసాగిందని, ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన కీలక సమయంలో బీఆర్ఎస్ అధిష్టానం కొందరి మాటల ప్రభావంతో ముఖ్య నేతలను వదులుకోవడం, ఆ పార్టీకి శాపంగా మారిందని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యమ కాలం నుంచి వెన్నంటి నడిచిన ఈటెల రాజేందర్ వంటి మాస్‌లీడర్‌ను కోల్పోవడం తొలిదెబ్బగా పార్టీ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సమకాలిన రాజకీయాల్లో ఉండి, రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన తుమ్మల నాగేశ్వరరావును దూరం చేసుకోవడం, అతి తక్కువకాలంలోనే సంచలన విజయాలను సొంతం చేసుకొని, కేసీఆర్ పిలుపు మేరకు వైఎస్సార్‌సీపీ(తెలంగాణ శాఖ)ను బీఆర్ఎస్‌లో విలీనం చేసిన అప్పటి ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆ పార్టీ ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు వంటి నేతలను దూరం చేసుకోవడాన్ని వారు తప్పుపడుతున్నారు.

మరోవైపు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి వంటి ప్రభావితం చేయగల నేతలను దూరం చేసుకోవడం, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉద్యమకారుడు వేముల వీరేశం వంటి అనేకమంది నియోజకవర్గ ఇన్‌చార్జి స్థాయి నేతలకు, మాజీ ఎమ్మెల్యేలకు తగిన ప్రాధాన్యతనివ్వకపోవడం వంటి అనేక తప్పిదాలతో గులాబీ పార్టీ ప్రజలకు దూరమైందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం

- స్థానిక నేతలంతా ప్రజలతోనే ఉండాలి
- జూబ్లీహిల్స్ నియోజకవర్గం నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సిద్ధం కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ నాయకత్వంతో పాటు శ్రేణులు నిరంతరం ప్రజలతో మమేకమై కాంగ్రెస్ అవినీతి, అక్రమాలు, అమలు కాని హామీలు, గ్యారెంటీల బాకీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కేటీఆర్ ఉద్బోధించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలు ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రజలు బ్రహ్మాస్త్రంగా వాడుకోవడానికి సంసిద్ధంగా ఉన్నారని చెప్పారు. అసమర్థ కాంగ్రెస్ వైఫల్యాలను, కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లితే బీఆర్ఎస్ విజయ దుందుభిని మోగిస్తుందని కేటీఆర్ చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాగానే జనవరిలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పార్టీ నాయకత్వం సిద్ధంగా ఉండాలని చెప్పారు. రాయించుకున్న ఓట్లు, వేయించుకున్న ఓట్లు, దొంగ ఓట్లతో కాంగ్రెస్ గెలిచిన అంశం సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేయి పెట్టుకుని ఆలోచిస్తే అర్థం అవుతుందన్నారు.రేవంత్ రెడ్డి తన అంతరాత్మ చంపుకుని మాట్లాడుతున్నారని చెప్పారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు, ఇన్‌చార్జీలతో కేటీఆర్ అంతరంగిక సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ చేసిన దాడులు, దొంగ ఓట్లపై నాయకులు కేటీఆర్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కేటీఆర్ వారితో మాట్లాడుతూ సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారని ప్రశంసించారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. బూత్ స్థాయిలో కమిటీలు నియమించి బలోపేతమైన శక్తిగా ప్రజల్లో దూసుకుపోవాలన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగఓట్లు వేయించుకున్నట్లు పక్కా ఆధారాలున్నాయని చెప్పారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని అన్నారు.

మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారు: హరీశ్‌రావు

కొన్ని సందర్భాల్లో అధర్మం గెలిచినా దీర్ఘ కాలికంగా ధర్మం విజయం అనివార్యమవుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చెప్పారు. వ్యవస్థలన్నింటిని అధికారంతో హస్తగతం చేసుకుని కాంగ్రెస్ గెలిచినా 75 వేల ఓట్లు సాధించి బీఆర్ఎస్ రికార్డు సృష్టించిందన్నారు. బీఆర్ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు.

కష్టపడితే ఖచ్చితంగా గుర్తింపు: కేటీఆర్

బీఆర్ఎస్‌లో చేరిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: బీఆర్ఎస్ పార్టీపటిష్టత కోసం పనిచేసే వారికి ఖచ్చితంగా తగిన గుర్తింపు ఉంటుందని కేటీఆర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న విమల్ కుమార్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు.

కవిత అరెస్టు... విడుదల

- సింగరేణి భవన్ ముట్టడికి తెలంగాణ జాగృతి యత్నం
- భారీ బందోబస్తుతో అడ్డుకున్న పోలీసులు
- కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని కవిత డిమాండ్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: సింగరేణి కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి భవన్ ముట్టడించేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్టుచేశారు. భారీ పోలీసు బందోబస్తుతో నాంపల్లి పోలీసు స్టేషన్ తరలించిన అనంతరం వ్యక్తిగతపూచికత్తుతో విడుదల చేశారు.

సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలతో పాటు కొత్త మైన్స్ ప్రారంభించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వందలాది మంది కార్యకర్తలతో కలిసి సింగరేణి భవన్‌ను ముట్టడించేందుకు కవిత చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. కవితతో పాటు ముఖ్యనాయకులను పోలీసులు అరెస్టు చేసి నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనేకమంది తెలంగాణ జాగృతి కార్యకర్తలు సింగరేణి భవన్ ముందు ఆందోళనకు దిగడంతో ఎక్కడి కక్కడ ట్రాఫిక్ స్థంభించింది. కార్మికులకు న్యాయం చేయాలని చేసిన డిమాండ్లతో పరిసరాలు దద్దరిల్లాయి. ఈ నేపథ్యంలో పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు కవితను అరెస్టు చేసి పరిస్థితిని పోలీసులు చక్కదిద్దారు. ఈసందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం వేలం పాటలతో సంబంధం లేకుండా బొగ్గు బ్లాకులను కేటాయించాలని సంవత్సరానికి ఐదు భూగర్భ గనులను తెరిచి పరుగు పందెం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో ప్రైవేటు వారితో కాకుండా కంపెనీ కార్మికులతో పనులు చేయించాలని కోరారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి కార్మికులకు అలవెన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పాత వీఆర్ ఎస్ పద్ధతిని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. 30 సంవత్సరాలు సర్వీసు చేసి అన్ఫిట్ అయిన కార్మికుల వారసులు 10వ తరగతి పాస్ కాలేదనే సాకుతో ఉద్యోగ నియామకాలు నిలిపి వేయడం అత్యంత దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాలని కవిత డిమాండ్ చేశారు.

సింగరేణి హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసి స్వంత ఇంటి పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్, పారామెడికల్, సెక్యూరిటీ, నర్సు స్కావెంజర్స్, పెయింటర్స్, ఈ అండ్ఎం, సివిల్, మైనింగ్ సూపర్ వైజర్లను ఇంటర్నల్ కార్మికులతో నియమించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో భూనిర్వాసితులకు, కాంట్రాక్టు కార్మికులకు వెంటనే శాశ్వత ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ, రైల్వే కార్మికులకు మాదిరిగా సింగరేణి కార్మికులకు కార్పొరేటు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు జి. కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలపై త్వరలో టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం

హైదరాబాద్,ఆంధ్రప్రభ: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలన్న లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఆ దిశలో గెలుపు కోసం వ్యూహరచన చేస్తోంది. ఇప్పటికే కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపుతో దూకుడుగా ఉన్న ఆ పార్టీ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలోని 12,777 గ్రామ పంచాయతీలలో మెజారిటీ గ్రామ పంచాయతీలను గెలుచుకోవాలనే లక్ష్యంతో ఆ పార్టీ ఉంది. అందులో భాగంగా ఎన్నికలకు పార్టీ పరంగా ఎలా వెళ్లాలి..వెనుకబడిన వర్గాలకు హామీ ఇచ్చిన విధంగా 42 శాతం బీసీలకు టికెట్ల కేటాయింపు ఎలా చేయాలి.., జిల్లాలు, నియోజకవర్గాల వారిగా సీట్లు కేటాయింపుపై చర్చించేందుకు త్వరలో టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ఈ సమావేశంలో అభ్యర్థుల ఎంపిక ,జిల్లా, నియోజకవర్గాలు, మండలాల వారిగా ఎవరెవరికి బాధ్యతలు అప్పగించాలి.., ఇంచార్జ్ మంత్రులు, జిల్లామంత్రుల బాధ్యతలపై చర్చించనున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షినటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, సలహాదారులు, టీపీసీసీ కార్యవర్గం ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

INDEL MONEY

కార్పొరేట్ కార్యాలయం : **ఇండెల్ మనీ లిమిటెడ్**
IIIవ అంతస్తు ఇండెల్ హౌస్, చంగంపుజా నగర్,
సౌత్ కలమస్సేరి, ఎర్నాకులం - 682033
టెలి : 0484-2933999, ఇ:customercare@indelmoney.com

బంగారం వేలం ప్రకటన

స్పష్టముగా తనఖాలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు ఆభరణముల బహిరంగ వేలం 20-12-2025 న ఉ॥11.00గం.లకు దిగువ శాఖల వద్ద నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. అనేకసార్లు సమాచారం ద్వారా తెలియజేసినప్పటికీ అతడు/ఆమె రుణ మొత్తం చెల్లింపులో విఫలమైన డీఫాల్టెడ్ ఖాతాదారుల బంగారు ఆభరణాలను మేము వేలం వేస్తున్నాము. ఎలాంటి తదుపరి నోటీసు లేకుండా సంబంధిత శాఖల వద్ద ప్రదేశం లేదా తేదీ మార్పులను ప్రదర్శిస్తూ తదుపరి ఎలాంటి నోటీసు లేకుండా ఏదేని ఇతర రోజులలో వేలంకాని ఐటంలు వేలం వేయబడును.

గోదావరిఖని - 21704440009503, 444/09554, 21704460009284, 446/09298, 446/09370, 446/09375, 446/09377, 446/09446, 446/09472, 446/09482, 446/09489, 446/09541, 446/09553, 21704480009252, 21704530009279, 453/09475, 453/09476, 453/09540, **హన్మకొండ** - 21804460006746, 446/06783, 446/06822, **కరీంనగర్** -21904300007152, 21904440007181, 444/07358, 21904460007221, 446/07293, 446/07326, 446/07379, 446/07380, 21904530007314 **మిర్యాలగూడ**- 22304480006676, 448/06770, **సూర్యాపేట** 22404300004889, 430/04897, 22404460004971, 446/04989, 446/05006, 446/05020, 446/05022, 446/05025, 446/05038, 22404530004907, **వరంగల్** - 22704460006618, 446/06690, 22704480006657, **ఖమ్మం** - 22004320008880, 22004460009258, 446/09268, 446/09269, **మంచిర్యాల** - 22204300007694, 430/07701, 430/07710, 22204440007798, 22204460007729, 446/07736, 446/07749, 446/07767, 446/07891, 446/07939, 446/07969, 22204480007865, **నర్సంపేట్** - 29604460003085, 446/03144, 446/03209, **నల్గొండ** - 28204300002054, 28204460002066, 446/02095, 446/02101, 446/02127, **సిసి కార్నర్ మంచిర్యాల** - 30204460002155, 446/02168, 446/02185, **పాల్వంచ** - 34304440001050, 34304460001090, 446/01099, **దిల్‌సుఖ్‌నగర్** - 31604440000944, **నిజామాబాద్** - 33704460000516, **మహబూబాబాద్** - 31504440001143, 444/01221, **కూకట్‌పల్లి** - 22104440002403, 444/02438, **పర్కాల్**- 31704460000954, 446/01002, 446/01008, 446/01010, 446/01024, 446/01029, 31704480000998, **వనస్థలిపురం** - 22504300003064, 22504440003145, 22504460003122, 446/03123, **భద్రాచలం** - 39904300000267,

ఒకవేళ మేము పేర్కొనబడిన తేదీన శాఖ వద్ద వేలం పూర్తిచేయకపోతే దానిని వారి ఆన్‌లైన్ ఇ-వేలం ప్లాట్‌ఫారం **https://gold.samil.in** లో శ్రీరాం ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ (SAMIL) లేదా ఆన్‌లైన్ ఇ-వేలం ప్లాట్‌ఫారం **https://egold.auctiontiger.net** పై ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్‌టైగర్) ద్వారా 23-12-2025న మ॥12.30 గం.ల నుండి మ॥3.30గం.ల మధ్య నిర్వహించడం జరుగుతుంది. ఒక వేళ 23-12-2025న ఇ-వేలం పూర్తికాకపోతే దానిని అవే నియమనిబంధనలపై తదుపరి పనిదినములలో తిరిగి వేలం వేయడం జరుగుతుందని దయచేసి గమనించగలరు.

సం/- అధీకృత అధికారి,
ఇండెల్ మనీ లిమిటెడ్

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్ రప్టసీ కోడ్, 2016 క్రింద)
మెస్సర్స్ టోటెం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
సిఐఎన్ : యు45200టిజి1997పిఎల్‌సి028322
లిక్విడేటర్ యొక్క చిరునామా: రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 106, బ్లాక్ ఎ-05, క్లాసిక్ డైమండ్ టవర్స్ ఆనంద్‌నగర్, జీఎస్ఐ బండ్లగూడ, డి-మార్ట్ ప్రక్కన, హైదరాబాద్, తెలంగాణ-500068

మెస్సర్స్ టోటెం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) (సిఐఎన్ : యు45200టిజి1997పిఎల్‌సి028322) యొక్క అమ్మకం/ఆర్బిట్రేషన్ క్లెయింలు/క్లెయింలు చేపట్టుట పై ఆర్థిక ఆస్తుల యొక్క వివరాలు ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం (ఇఓఐ)లో **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏది ఉంటే అలాగే", "ఎలాంటి రుణ బాధ్యతలు లేకుండా"** పద్ధతిన విక్రయించుటకు ప్రతిపాదించిన కంపెనీ యొక్క ఆర్థిక ఆస్తులపై ఇ-వేలం ద్వారా లిక్విడేటర్‌చే అమ్మకానికి ప్రతిపాదించబడినవి. అమ్మకం ఇ-వేలం ప్లాట్‌ఫారం https://ibbi.baanknet.com/eauction-ibbi/asset-listing ద్వారా దిగువ సంతకందారునిచే నిర్దేశిత టైం స్లాట్స్ వద్ద నిర్వహించబడును. ఆప్షన్ ఎ క్రింద ఉమ్మడిగా ఆర్బిట్రేషన్ క్లెయింల యొక్క అమ్మకం లిక్విడేషన్ రెగ్యులేషన్ 32(సి) క్రింద నిర్వహించబడును. ప్రత్యామ్నాయంగా మూడు ఆర్బిట్రేషన్ క్లెయింల యొక్క అమ్మకం ఆప్షన్ బి, ఆప్షన్ సి మరియు ఆప్షన్ డి క్రింద ఒక్కొక్కటి వేరువేరుగా లిక్విడేషన్ రెగ్యులేషన్ 32(ఎ) క్రింద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన నిర్వహించబడును.

ఆప్షన్	బ్యాంక్ నెట్ వేలం ఐడి	ఆస్తుల వివరణ	రిజర్వు ధర	ఇఎండి	బిడ్ పెంపు విలువ
ఎ	2171	(1)మెస్సర్స్ దూత్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి స్వీకరించదగిన ఆర్బిట్రేషన్ క్లెయింలు (2)మెస్సర్స్ రైల్‌వికాస్ నిగం లిమిటెడ్ నుండి స్వీకరించదగిన ఆర్బిట్రేషన్ క్లెయింలు (3) కెఎంసి కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్‌పై క్లెయింలు	రూ. 25.33 కోట్లు	రూ. 2.53 కోట్లు	రూ. 9.00 లక్షలు
		(లేదా)			
బి	2172	మెస్సర్స్ దూత్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి స్వీకరించదగిన ఆర్బిట్రేషన్ క్లెయింలు	రూ. 6.18 కోట్లు	రూ. 61.80 లక్షలు	రూ. 3 లక్షలు
సి	2173	మెస్సర్స్ రైల్‌వికాస్ నిగం లిమిటెడ్ నుండి స్వీకరించదగిన ఆర్బిట్రేషన్ క్లెయింలు	రూ.68.00 లక్షలు	రూ. 6.80 లక్షలు	రూ. 0.80 లక్షలు
డి	2174	కెఎంసి కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్‌పై క్లెయింలు	రూ.18.47 కోట్లు	రూ. 184.40 లక్షలు	రూ. 5.20 లక్షలు

ఆస్తుల తనిఖీ /స్వయంగా విచారించుట కొరకు చివరి తేదీ: 18-12-2025న సా॥ 5.00గం.లు ఐఎస్‌టి

బిడ్ దరఖాస్తు ఫారం మరియు ఇతర డాక్యుమెంట్లు ఆసక్తిగల బిడ్డర్లచే సమర్పించుటకు చివరి తేదీ మరియు సమయం: 19-12-2025న సా॥5.30గం.లు. ఐఎస్‌టి

క్వాలిఫైడ్ బిడ్డర్లచే ఇఎండి చెల్లింపు కొరకు చివరి తేదీ మరియు సమయం : 19-12-2025న సా॥5.30గం.లు ఐఎస్‌టి

ఇ-వేలం తేదీ మరియు సమయాలు

ఆప్షన్ ఎ	ఆప్షన్ బి	ఆప్షన్ సి	ఆప్షన్ డి
22-12-2025న ఉ॥11.00గం.ల నుండి మ॥ 1.గం.ల వరకు	22-12-2025న మ॥1.30గం.ల నుండి మ॥ 2.30గం.ల వరకు	22-12-2025న మ॥2.45గం.ల నుండి మ॥ 3.45గం.ల వరకు	22-12-2025న సా॥4.00గం.ల నుండి సా॥5.00గం.ల వరకు

1. బ్యాంక్ నెట్ ద్వారా ఇ-వ్యాలెట్ ఉపయోగిస్తూ ఇఎండి జమచేయవలెను
2. **ఇఎండి ప్రతి ఆప్షన్ కొరకు వేరువేరుగా జమచేయవలెను మరియు ఒక ఆప్షన్ కొరకు చెల్లించిన ఇఎండి ఏదేని ఇతర ఆప్షన్ కొరకు బిడ్‌కు సర్దుబాటు కాదు లేదా ఉపయోగించబడదు.**
3. ఏదేని బిడ్(లు) విషయంలో ఆప్షన్ ఎ కొరకు స్వీకరించినవి ఆప్షన్ బి, ఆప్షన్ సి మరియు ఆప్షన్ డి కొరకు సమర్పించిన అన్ని బిడ్లు రద్దు కాగలవు మరియు పరిశీలించబడవు.
4. ఆసక్తిగల/అర్హులైన దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం యొక్క నియమనిబంధనలు, ఇ-వేలం బిడ్‌ఫారం, అర్హతా ప్రమాణం, బిడ్డర్లచే డిక్లరేషన్, ఇఎండి ఆవశ్యకతలు మొదలగువాటి వివరాలు కలిగిన పూర్తి ఇ-వేలం ప్రక్రియ సమాచార డాక్యుమెంట్‌ను పరిశీలించగలరు. ఈ డాక్యుమెంట్ వెబ్‌సైట్ https://ibbi.baanknet.com/eauction-ibbi/asset-listing సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌పోర్టల్ లేదా లిక్విడేటర్ ఇ-మెయిల్ totem.irp@gmail.com ద్వారా మరియు సంప్రదించవలసిన నెం.8019062958లో అందుబాటులో కలదు.
5.ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుచున్న ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం ప్లాట్‌ఫారంలో సంబంధిత డాక్యుమెంట్లు అన్ని అప్‌లోడ్ చేయవలసి ఉన్నది. బిడ్డర్లతో ఉత్తర ప్రత్యుత్తరాలు అన్ని ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా మాత్రమే నిర్వహించబడును.
6. లిక్విడేటర్ ఇ-వేలం యొక్క నియమనిబంధనలు అంగీకరించుట లేదా రద్దు చేయుట లేదా పొడిగించుట లేదా మార్పుచేయుట మొదలగు వంటి హక్కు కలిగి ఉన్నారు. లేదా లిక్విడేటర్ ఇ-వేలం రద్దు చేయగలరు (లేదా) ఏ సమయంలోనైనా ఇ-వేలం యొక్క ఏదేని ఐటెం మార్పు చేయగలరు. ఏ కారణం చూపకుండానే ఏదేని బిడ్లు తిరస్కరించుటకు అతను హక్కు కలిగి ఉన్నారు.
7.కాబో బిడ్డర్లు వర్తింపజేయుటకు ఐబిసి 2016 యొక్క సెక్షన్ 29 ఏ క్రింద ఏదేని అనర్హత నుండి వారు తప్పుకొనట్లుగా నిర్ధారిస్తూ అండర్ టేకింగ్ సమర్పించాలి. ఏ స్థాయిలో నైనా బిడ్డరు అనర్హులుగా ఒకవేళ కనుగొనబడితే వారి ఇఎండి జప్తు చేయబడును.
8.ఇ-వేలం ప్రక్రియ వివరాలు లేదా సహాయం కొరకు బిడ్డర్లు ఇ-మెయిల్ support.baanknet@psballiance.com వద్ద ఐబిబిఐ బ్యాంక్ నెట్ హెల్ప్ డెస్క్, బ్యాంక్ -ఇఎన్‌డి టీమ్ మొబైల్ :+91 8291220220 లేదా లిక్విడేటర్‌ను సంప్రదించగలరు.
9. ఇ-వేలం ప్రకటనకు సవరణ/పొడిగింపు https://ibbi.baanknet.com/eauction-ibbi/home వెబ్‌సైట్‌లో తెలియజేయబడును. మరియు వేరుగా ఎటువంటి పత్రికా ప్రకటన జారీచేయబడదు. ఆసక్తి గల బిడ్డర్లు ibbi.baanknet.com/auction వెబ్‌సైట్ దయచేసి దర్శించవలసినదిగా కోరడమైనది.

సం/- గోవాడ వెంకట సుబ్బారావు
లిక్విడేటర్
మెస్సర్స్ టోటెం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
IBBI Reg No.IBBI/IPA-003/IP-N00358/2021-2022/13753
31-12-2025 వరకు ఎఎఫ్ఎ చెల్లుబాటు అగును

తేది : 20-11-2025
ప్రదేశం: హైదరాబాద్.

గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారి సమక్షంలో

విద్యుత్ నియంత్రణ్ భవన్, జి.టి.ఎస్ కాలనీ, కళ్యాణ్‌నగర్, హైదరాబాద్ -500 045

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిజిఎస్‌పిడిసిఎల్)
ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిజిఎన్‌పిడిసిఎల్)

బహిరంగ ప్రకటన

2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా టారిఫ్ ఆర్డర్‌లో ఆమోదించబడిన TOD టారిఫ్‌లకు సవరణలు

1. ఆర్థిక సంవత్సరం 2025-26 నాటి టారిఫ్ ఆర్డర్‌లో ఆమోదించబడిన ToD టారిఫ్‌లకు సవరణలను కోరుతూ దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TGSPDCL) (I.A. No.24 of 2025) మరియు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TGNPDCL) (I.A. No.25 of 2025) లు OP No.21 & 22 of 2025 లలో దాఖలు చేసిన పిటిషన్ల ప్రకారం, ప్రజా సంప్రదింపుల ప్రక్రియ తర్వాత, తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ తేది 15.11.2025 న ToD టారిఫ్‌ల సవరణలపై ఉత్తర్వులు జారీ చేసింది.
2. సవరించిన ToD టారిఫ్‌లు 01.12.2025 నుండి అమల్లోకి వస్తాయి మరియు కమిషన్ సవరించనంతవరకు 31.03.2026 వరకు అమలులో ఉంటాయి.

సం/-
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
టిజిఎస్‌పిడిసిఎల్
స్థలం: హైదరాబాద్
తేది: 20.11.2025

సం/-
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
టిజిఎన్‌పిడిసిఎల్
స్థలం: హనుమకొండ
తేది: 20.11.2025

షెడ్యూల్

01.12.2025 నుండి 31.03.2026 వరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు టైమ్ స్లాట్ కోసం టైమ్ ఆఫ్ డే (ToD) టారిఫ్‌ల సవరణలను కమిషన్ ఆమోదించింది మరియు 29.04.2025 నాటి మిగిలిన ఆర్డర్‌లో ఎటువంటి మార్పు లేదు.

వర్తించే కేటగిరీలు:

(i) HT-I (A) : పరిశ్రమలు (సాధారణ) (ii) HT-I (A): కోళ్ళ ఫారాలు
(iii) HT-II (A): ఇతరులు (iv) HT-II (B): మతపరమైన ప్రదేశాలు
(v) HT-III : విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు మరియు బస్ స్టేషన్లు (vi) HT-IX: EV ఛార్జింగ్ స్టేషన్లు

పట్టిక: **ఆమోదించబడిన టైమ్ ఆఫ్ డే (ToD) ఛార్జీలు**

వివరణ	సమయం	2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా ఎనర్జీ ఛార్జీలపై ToD టారిఫ్ 01.04.2025 నుండి 30.11.2025 వరకు	2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా ఎనర్జీ ఛార్జీలపై ToD టారిఫ్ 01.12.2025 నుండి 31.03.2026 వరకు
టైమ్ ఆఫ్ డే (ToD) టారిఫ్	ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు	ప్లస్ రూ.1.00/యూనిట్	ప్లస్ రూ.1.00/యూనిట్
టైమ్ ఆఫ్ డే (ToD) టారిఫ్	రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు	లెస్ రూ. 1.50/ యూనిట్	లెస్ రూ. 0.00/ యూనిట్

గమనిక: రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఉన్న సమయ స్లాట్‌కు టైమ్ ఆఫ్ డే (ToD) టారిఫ్ వర్తించే సంబంధిత కేటగిరీల నిబంధనలు మరియు షరతుల ప్రకారం యూనిట్‌కు రూ.0.00 గా ఉంటుంది.

DIPR Ro No.10947-PP/CL/ADVT/1/2025-26, Dt. 19.11.2025